# వెలుగు

## స్ఫూర్తిదాయక కథలు



## తాతా కామేశ్వరి

# వెలుగు స్ఫూర్తిదాయక కథలు

**రచయిత్రి : తాతా కామేశ్వరి**

**మొదటి ప్రచురణ : 2019**

© Author

**రచయిత్రి చిరునామా :**

**టి. కామేశ్వరి**

Flat No. 803, Tower 5,
CrecentBay Jerbai Wadia Road,
Bhoiwada, Parel, Mumbai-400012. Maharastra
Cell: +91-9959974598, +91-9948028853
Email : tatabhavani2009@gmail.com

**కాపీలు : 200**

**ఖరీదు : 80/-**

**పుస్తక ప్రచురణ కార్యక్రమ వివరములు:**

**శ్రీ ఆఫ్‌సెట్ ప్రింటర్స్**

**కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500 072.**

**సెల్ : 9391136655, 9550038485**

**కవర్ ప్రింటింగ్ : వాసు చెన్నుపల్లి**

**డి.టి.పి & టైపింగ్ :**

**నల్లపాటి వసంత, స్వామి గ్రాఫిక్స్,**

**సెల్ : 91-8019132006**

# అపనింద

గజపతి నగరం విజయనగరం జిల్లాలో ఉంది. ఆ గజపతి నగరంలో జనాభా తక్కువే పిల్లా, పాప, ముసలి, ముతక అందరూ కలిసి కొన్ని వేలలోనే ఉంటారు. సాయంత్రాలు అందరూ నులక మంచాలు వేసుకుని ఎవరి ఇండ్ల ముందు వారు కూర్చుని కాలక్షేపం చేస్తుంటారు.

వీరిలో 70 సం॥ములు పైన ఉన్నవారు నలుగురైదుగురు మగవారు కూర్చుని ఉంటారు. వీరికి పురాణాలు చదివే ఓపిక లేదు, ఒకరిని ఒకరు అనుకుంటూ కాలక్షేపం చేస్తారు. 18,20 సంవత్సరముల ఒక కుర్రవాడు వీరి ముందర నుంచి వెళుతూ ఉంటే ఒక పెద్దాయన ఆ అబ్బాయిని పిలిచి నీ పేరేమిటి అంటే అతను అతని పేరు సోము అని చెప్పేడు, సోము నువ్వు దొంగవి అవునా అంటారు. నేను దొంగను కాదు అని సోము అంటాడు. ఇతను దొంగ అన్న సంగతి పోలీసుల వరకు వెళ్ళింది. పోలీసులు సోముని బందించేరు, అతనికి వారి పెద్దలు హామీ ఇవ్వగా ఆ అబ్బాయిని వదిలేసేరు, కానీ అతను దొంగా అని పోలీసులు జైలులో వేసారు అన్న సంగతి ఊరంతా పాక్కిపోయింది. కొన్ని రోజులు జరిగే సరికి అతనిని ఎవరు చూసినా సోము దొంగ అని అనడం మొదలు అయింది. "సోము"కి పాపం మొహం ఎత్తలేకుండా అయింది. అతను బెంగపెట్టుకోడం మొదలు పెట్టాడు. ఇది చూసి "సోము" పెద్దలు పంచాయితీలో ఈ ముసలి అతని మీద కేసు పెట్టారు. పంచాయితీ పెద్ద ఈ పెద్దాయనను పిలిచి అలా ఎందుకు అన్నావు అంటే నాకు ఇంకో వ్యాపకం లేక పూసుపోక నేను అన్నాను మరేం కారణం కాదు. నన్ను క్షమించండి అంటాడు ఆ పెద్దాయన. అయితే నువ్వు ఏమిటి సోమును అన్నావో అవన్నీ కాగితం మీద వ్రాసి నువ్వు వెళ్ళే తోవలో ముక్కలు చేసి పడేయ్ అన్నాడు. అలాగే ఆ ముసలాయన చేసాడు. మరు రోజు ఆ పంచాయితీ పెద్ద

# అవకాశం

ఒక ఊరిలో ఒక బ్రాహ్మణుడు ఉండేవాడు. ఆయన ఒక ఆలయంలో పూజారిగా ఉండేవాడు. దేవుని మీద ఎనలేని భక్తి, మరియు గుడిని వదలి ఒక్క క్షణం కూడా ఉండలేని పరిస్థితిలో ఉండేవారు. యెప్పుడూ భగవంతుని కథలు చదివి అందరికీ వినిపించేవాడు. ఆ ఊరి ప్రజలకు పూజారి మీద ఎనలేని గౌరవ మర్యాదలు కలిగి ఉండేవారు. ఆయన మాట వేదవాక్కు. ఇలా చాలా రోజులు గడిచేయి. అనుకోకుండా ఆ గ్రామంలో వరదలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ప్రజలు చాలా మంది గుడిలో తలదాచుకున్నారు. హఠాత్తుగా గుడిలోకి నీరు వచ్చి మునిగి పోవడం మొదలు అయింది. ప్రజలు పరుగులు పెట్టి పారిపోవడం మొదలు పెట్టారు. పురోహితుని కూడా వచ్చేయమన్నారు. కానీ ఆయన నేను దేవుడిని వదిలి రాను, నా దేవుడు నా దగ్గరకు వచ్చి రక్షిస్తాడు అని వెళ్ళలేదు. ప్రజలు మాత్రం పారిపోయి సర్కారు చూపించిన ప్రదేశాలలో తలదాచుకున్నారు. పురోహితుడు మాత్రం గుడిని వదిలి బయటకు పోలేదు. వరద నీరు ఉధృతం అయింది అతను పూర్తిగా తడిసిపోయాడు. మరల సహాయం చేయడానికి పడవలో మనుషులు వచ్చి బ్రాహ్మణుడా నువ్వు మునిగిపోతావు, మాతోరా నిన్ను మేము సర్కారు వారి ఆశ్రమానికి తీసుకుని వెళతాము అన్నారు. ససేమీరా నా భగవంతుడు వచ్చి నన్ను రక్షిస్తాడు అని పడవలోను వెళ్ళలేదు. ఇంకా వరద ఉధృతం అయింది, గుడి పైన బ్రాహ్మణుడు కూర్చున్నాడు, వరద ప్రభావం ఎక్కువయింది. బ్రాహ్మణుడు వణికిపోతూ కూర్చున్నాడు. దేవుడా, దేవుడా అంటూ భక్తి గీతాలు పాడుతున్నాడు, ఆయన వద్దకు ఒక హెలికాప్టరు వచ్చి ఆగింది, రండి పూజారి గారు మిమ్మల్ని సురక్షితంగా తీసుకెళతాము అన్నారు. నా దేవుడు వచ్చి నన్ను కాపాడుతాడు, నేను రాను అన్నాడు, వరద ఎక్కువయింది ఇంక ఆగలేక

# సమయస్ఫూర్తి

ఒక ఊరిలో ఒకరైతు రామయ్య, వారి కుటుంబ సభ్యులు ఇద్దరు కుమార్తెలు, భార్యతో కలిసి వుండేవాడు. రామయ్య చాలా నిజాయితీ పరుడు, మంచివాడు కాని పంటలు సరిగా చేతికి అందక అప్పులు వడ్డీలకు తీసుకోవలసి వచ్చేది మరీ గడ్డు పరిస్థితి వస్తే తప్ప అప్పు తీసుకునేవాడు కాదు. అతనికి యిద్దరు కుమార్తెలు పెండ్లికి ఎదిగి వచ్చేరు. ఒకసారి ఆ వూరిలో వరదలకు అందరికీ పోయినట్టే అతనికీ పంట నష్టం వచ్చింది. విత్తనాలు కొనడానికి కూడా పైసలు లేవు. అట్టి పరిస్థితిలో, వడ్డీవ్యాపారి, గిరి వద్దకు వడ్డీకి వెళ్ళేడు కానీ అతను హామీ ఇస్తే కానీ డబ్బు అప్పు ఇవ్వనని అన్నాడు. ఎంత ప్రాధేయపడినా లాభం లేకపోయింది. ఇంటికి వచ్చి దిగాలుగా కూర్చుంటే, పెద్ద కూతురు రాణి ఎందుకు? నాన్నా దిగులు పడుతున్నావు అని తండ్రిని ప్రశ్నించింది. అప్పుడు జరిగిన సంగతి చెప్పాడు. మరురోజు రాణి ఆయన వద్దకు అప్పు కోసం వెళితే నువ్వు నన్ను పెళ్ళి చేసుకో, అలా అయితే నేను మీ నాన్నకు అప్పు యిస్తాను అన్నాడు. పెళ్ళిచేసుకోవడం నావల్ల కాదు అంటూ వచ్చేసింది. మరు రోజు గిరి వీరి యింటికి వచ్చేడు. ఒక షరతు మీద అప్పుయిస్తానని అన్నాడు.అతను షరతు ఏ విధంగా పెట్టాడంటే, ఒక డబ్బాలో ఒక తెల్ల రాయి, ఒక నల్ల గులక రాయి వేస్తాను నువ్వు ఆ డబ్బాలో రాయి తీయి. నలుపు తీస్తే మీ నాన్నకు అప్పు ఇస్తాను, తెలుపు తీసావంటే నీవు నన్ను పెళ్ళిచేసుకోవాలి అని షరతు పెట్టాడు. ఆమె సరే అంది. మరు రోజు గిరి వారి ఇంటికి వచ్చి, వారి పోలంలోంచి రెండు రాళ్ళు తీసాడు. రెండూ తెలుపువే, ఈ విషయం రాణి చూసింది, ఏమి తెలియనట్టు గిరి వద్దకు వచ్చి, రాయి తీస్తాను అంది గిరి రాళ్ళు వేసిన డబ్బా ముందర పెట్టాడు. రాణి అమాయకంగా ఒక రాయి తీస్తూ క్రింద జార్చింది. అయ్యో, అయ్యో అంటూ అమాయకంగా

# రాజు గారి పరీక్ష

మల్లేశ్వరంలో ఆనంద్ అనే రాజు గారు ఉండేవారు. ఆయనకు ముగ్గురు కుమారులు. ఆయనకు పెద్దకొడుకే కాక ఎవరికి సమర్థత వుంటే వారికే రాజ్యం ఇవ్వాలనే వుద్దేశ్యం వుండేది. ఆయన వృద్ధాప్యం సమీపిస్తోంది. ఏ కుమారున్ని రాజు చెయ్యాలా అనే ఆలోచనతో సతమతం అయ్యారు. ఏ కుమారుడు రాజ్యార్హత కలిగినవాడో అనే కుతూహలంతో పరీక్ష పెట్టాడు, ముగ్గురు కుమారులు రాజు గారి వద్దకు వచ్చేరు. రాజు వారితో ఇలా అన్నారు. అబ్బాయిలు మీ ముగ్గరకు ఒక్కొక్కరికి ఒక గది, ఒక్కొక్క వంద రూపాయలు ఇస్తాను. మీరు మీ  వంద రూపాయలతో గదిని నింపాలి, మీ సమర్థత చూసి మీకు రాజ్యం ఇస్తాను అంటాడు. మీరు ఎలా ఖర్చు చేసినా ఫరవాలేదు కాని సామర్థ్యం చూపించాలి అని, వారికి ఒక్కొక్కరికి గది, వంద రూపాయలు ఇచ్చారు. ఇంక మీరు మీ పని మొదలు పెట్టండి అని ఆయన వెళ్ళిపోయారు. పెద్ద కొడుకు వంద రూపాయలతో జూదం ఆడి డబ్బులు గెలిచి, ఆ సొమ్ముతో గది నింపుతాను అని అనుకొని, జూదంలో ఆ డబ్బు పెట్టి ఓడిపోయి ఖాళీ చేతులతో వచ్చేడు. ఇంక రెండో అబ్బాయి బజారులో ఉన్న చెత్త కొని గదినింపి గదికి తాళం వేసాడు. మూడో అబ్బాయి ఇరవై రూపాయలతో ఒక అగ్గిపెట్టె, సాంబ్రాణి కణిక, క్రొవ్వొత్తి కొన్నాడు. రాజు గారి మొదటి కొడుకును పిలిచి బాబూ వంద రూపాయలతో  ఏం చేసావు అంటాడు, నాన్న జూదం ఆడి గదినింపాలని జూదం ఆడి ఓడిపోయాను అంటాడు. నువ్వు రాజ్యం కూడా జూదంలో వొడ్డుతావు నువ్వు పనికిరావు అని రెండో కుమారుని వద్దకు వెళ్ళి చిన్నవాడా నువ్వు వందరూపాయలతో ఏంచేసావు అంటాడు, అంటే ఆ గది తలుపులు తీసి చెత్తను చూపించాడు, చెత్తతో ఊపిరాడక ఇతను కూడా సమర్థుడు కాడని అనుకొని ముద్దుల కొడుకు వద్దకు వెళ్ళి బాబూ నువ్వు ఏం

# ఉపాధి

చంద్రగిరిలో ముగ్గురు ధనవంతులు ఉండేవారు. వీరు ఇతరులకు సహాయం చేయాలి మనకు భగవంతుడు ఇచ్చిన దానిలో పరులకు అంటే అవసరం అయినవారికి సహాయం చేయాలని వారి ఉద్దేశ్యం.

ఈ చంద్రగిరి పట్టణం కాదు, పల్లె కాదు, జనాభా తక్కువగానే వుండేది. ఒకరోజు ఈ ధనవంతులకు వ్యాపార నిమిత్తం మరొక పట్టణానికి పోవాలని ఆలోచన వచ్చింది ముగ్గురు కలిసి వెళదామని నిర్ణయించుకున్నారు. ఈ వ్యాపారంలో వుంటూనే వీరికి మంచి స్నేహం అభివృద్ధిచెంది, మంచి ఉన్నతిలోకి వచ్చేరు.

వీరు ముగ్గురు ధనవంతులూ కష్ట-సుఖాలు మాట్లాడుకుంటూ బయలుదేరేరు. మార్గ మధ్యంలో వీరికి ఒక చాలా పేద గ్రామం దాటుకుంటూ వెళ్ళవలసి వచ్చింది. ఆ గ్రామం చాలా పాడుబడిపోయింది. వీరు అతి దీనస్థితిలో వున్నారు. వారిని చూసి ఈ ధనవంతులకు జాలి కలిగి ఏదైనా సహాయం చేద్దామని ఆ గ్రమంలో ఆగిపోయారు. మొదటి ధనవంతుడు తన దగ్గర ఉన్న ధనంతో వారి అందరికీ తను ఇవ్వగలిగినంత ధనం సహాయం చేసాడు, రెండవ అతను ఆ గ్రామస్థులకు కావలసిన తిండి సామాగ్రి, బట్టలు, మందులు మొదలగు వస్తువులు ఇచ్చేరు, మూడవ ధనవంతుడు ఏమీ ఇవ్వలేదు. వీరు తిరుగు ప్రయాణం కట్టేరు. మొదటి ధనవంతుడు, రెండవ ఆయనతో చూడు ఇతనికి మనకంటే ఎక్కువ ధనం ఉన్నది, కాని ఒక్కపైసా కూడా దానం చెయ్యలేదు. ఎంత కక్కుర్తివాడో చూడండి. మనం పట్టుకుపోతామా, అని ఒకరితో ఒకరు అనుకున్నారు. వీరు ఇలా అనుకుంటూ ప్రయాణం చేస్తున్నారు. మూడవ ఆయన మరల బండి మీద వెనక్కి వస్తూ కనిపించాడు. ఏమిటి మీరు మరల వెనక్కి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Velugu+Sphurtidayaka+Kathalu**

* * *